ప్రజాశక్తి

మంగళవారం 2 జులై 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





కృష్ణాజిల్లా మచిలీపట్నంలో, ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ సృజన

పెంచిన పింఛన్...చేతికందిన వేళ

- పండగ వాతావరణంలో పంపిణీ
- ఇంటింటికీ వెళ్లి అందజేసిన సచివాలయ సిబ్బంది
- సర్వర్లు మొరాయించడంతో కొంత ఆలస్యం

ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్ డబ్బులు చేతికందిన వేళ లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను సోమవారం సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. జులై నెల పింఛను రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్‌లకు సంబంధించిన రూ.3 వేల అరియర్స్‌తో కలుపుకొని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు రూ.7 వేలు చొప్పున, వికలాంగులకు రూ.6 వేలు చొప్పున, అనారోగ్యంతో మంచాన ఉన్న వారికి రూ.15 వేలు చొప్పున పింఛను అందజేయడంతో పింఛనుదారుల్లో ఆనందం వెల్లివెరిసింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం 27వ డివిజన్ నబిఖానా నూరుద్దీన్ పేటలో నూరు శాతం అంగవైకల్యం కలిగి మంచానికే పరిమితమైన సీమ ఫర్వీన్‌కు రూ.15 వేల రూపాయల పింఛను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డికె బాలాజీ అధికారులతో కలిసి అందజేశారు. మొత్తం జిల్లాలో 2.42 లక్షల మందికి 162.42 కోట్లు అందజేశారు. విజయవాడ తూర్పు, సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో స్థానిక ఎంఎల్‌ఎలతో కలిసి కలెక్టర్ జి.సృజన పింఛన్లను పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ.160.53 కోట్లను ఉదయం ఆరు గంటల నుంచే పంపిణీ చేయడం మొదలుపెట్టారు. అయితే ఉదయం రెండు గంటల పాటు సర్వర్లు పని చేయకపోవడంతో పింఛన్ల పంపిణీ ఆలస్యమైంది.

... వార్తలు లోపలి పేజీల్లో

ముగిసిన జవాన్ అంత్యక్రియలు

- విమానాశ్రయం నుంచి ప్రత్యేక వాహనంలో మృతదేహం తరలింపు
- పెడనలో విషాదఛాయలు
- నాగరాజుకు ఎంఎల్ఎ, కలెక్టర్, ఎస్‌పి నివాళి

ప్రజాశక్తి-పెడన

శ్రీనగర్ లద్దాఖ్‌లోని బేగ్ ఓల్టీ ప్రాంతంలో అనుకోకుండా వరద రావడంతో జరిగిన ప్రమాదంలో పెడన మండలం చేవేంద్ర గ్రామానికి చెందిన జవాన్ సాదరబోయిన నాగరాజు (32) వీర మరణం పొందారు. నాగరాజు అంత్యక్రియలు సైనిక, పోలీసు లాంఛనాలతో స్థానిక శ్మశానవాటికలో సోమవారం నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక విమానంలో నాగరాజు భౌతికకాయాన్ని సైనిక అధికారులు గన్నవరం విమానాశ్రయానికి తీసుకొచ్చారు. అక్కడ నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పోలీసు బ్యాండ్ మేళంతో (మిగతా 2లో)







విజయవాడ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న మోటారు రంగ కార్మికులు

'భారత న్యాయసంహిత' వద్దు

- ఆటో కార్మికుల ధర్నాలో దుర్గారావు

ప్రజాశక్తి-విజయవాడ: మోటార్ రంగ కార్మికులకు నష్టం కలిగించేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన భారత న్యాయసంహిత చట్టాన్ని రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు డిమాండ్ చేశారు. ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు సోమవారం విజయవాడ అలంకార్ ధర్నాచౌక్ వద్ద ఆటో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు భారత న్యాయసంహిత చట్టాన్ని అమలు చేయాలని చూస్తే దేశవ్యాప్తంగా ఆటో, మోటార్ రంగ కార్మికులు పెద్దఎత్తున నిరసనలు తెలిపారని, ఎన్నికలు సమీపించడంతో తాత్కాలికంగా చట్టాన్ని నిలిపివేశారని తెలిపారు. మరలా ఎన్నికల్లో గెలిచి నెల రోజులు కాకముందే చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదానికి పెట్టడం సిగ్గుచేటన్నారు. మోటార్ రంగ కార్మికులు కావాలని యాక్సిడెంట్లు చేయరని చెప్పారు. ఈ చట్టం అమలైతే ఆటో, మోటార్ రంగ కార్మికుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతిని నిరుద్యోగులుగా మారతారన్నారు. జీవనోపాధి కోసం కార్మికులు మోటార్ రంగ వృత్తిని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని, అటువంటి వారిపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం పునరాలోచించి చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలు బిజెపితో జతకట్టి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచాయని, ఆ పార్టీల ఎంపిలు ఈ చట్టానికి వ్యతిరేకంగా పార్లమెంట్లో మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.రూబెన్‌కుమార్, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్రావు, ఇ.వి.నారాయణ, సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, నాయకులు జి.శ్రీనివాసరావు, ఆర్.సుబ్బరాజు, ఎ.వి.రెడ్డి, జె.సూర్యనారాయణ, కొండ, కాలేశ్వరరావు, రమణబాబు పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న సిఎంఒహెచ్ డాక్టర్ పి.రత్నావళి, డాక్టర్ సమరం, ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్

ప్రజారోగ్యం ప్రాథమిక హక్కుగా ఉండాలి

- ప్రజాశక్తి ఉచిత వైద్య శిబిరంలో ఐఎంఎ పూర్వ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం
- వైద్య శిబిరానికి విఎంసి సిఎంఒహెచ్ డాక్టర్ పి.రత్నావళి ప్రారంభోత్సవం
- ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా ఉండాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం అన్నారు. ఊహకందని స్థాయిలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా ఇంకా మంచినీరు, ఆహారం, గాలి కలుషితం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురికావడం, చివరికి మృత్యువాత పడడం ఆందోళన కలిగిస్తోందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి ఆధ్వర్యంలో విజయవాడ కృష్ణలంక వాసవి కళ్యాణ మండపంలో సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ఐఎంఎ జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ సమరం ప్రారంభించారు. అనంతరం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో ప్రజాశక్తి ప్రచురించిన వైద్యరంగ ప్రత్యేక సంచికను (మిగతా 2లో)



ఉచిత వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

ఖరీఫ్ కార్యాచరణపై దృష్టి : సృజన



అతిసారపై పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ, హెల్త్ యూనివర్సిటీ

జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ప్రత్యేకంగా దృష్టి సారించి సీజన్‌ను విజయవంతం చేసేలా కషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సజన.. వ్యవసాయం, ఉద్యాన, పట్టు, పశుసంవర్ధక, మత్స్య శాఖలతో పాటు మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక అమలు, జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, భవిష్యత్తు అవసరాలు, విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలుబీ సీసీఆర్‌సీ కార్డుల పంపిణీ, పంట రుణాలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా సక్రమమైన కార్యాచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ సాగును విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎరువులు, పురుగు మందుల వినియోగంపై రైతులకు సరైన విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో సాగుచేస్తున్న ఉద్యాన పంటలు, సాగు విస్తీర్ణం, దిగుబడులు, మార్కెటింగ్ అవకాశాలు తదితరాలపై చర్చించారు. వివిధ శాఖల పనితీరులో పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డా. ఎస్.నాగమణెమ్మ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె.విద్యాసాగర్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, సెరీకల్చర్ ఆఫీసర్ ఎన్.సత్యనారాయణ, మత్స్య శాఖ అధికారి పెద్దిరాజు, ఏపీఎంఐపీ పీడీ పి.ఎం.సుభానీ, ఏటీఎంఏ పీడీ యు.నరసింహారావు, మార్క్‌ఫెడ్ డీఎం కె.నాగమల్లిక, అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో జవాబుదారీతనం ముఖ్యం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పరిష్కరించడం ప్రధానమని కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ అర్జీదారుల నుంచి 87 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వినతులను క్షుణ్నంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా నాణ్యంగా పరిష్కారం చూపాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు నాణ్యమైన సమీక్ష నిర్వహించడం ముఖ్యమన్నారు. వినతుల పరిష్కారంలో కచ్చితమైన సమాచారంతో కూడిన సమాధానాలను అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

31 వరకు డయేరియాపై అవగాహనా కార్యక్రమాలు

ఈ నెల ఒకటి నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవడంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టాప్ డయేరియా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతిసార వ్యాధి అంటే ఏమి? దీన్ని ఎలా నివారించాలి? ఓఆర్‌ఎస్, జింక్ ఉపయోగాలు తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. అతిసార వ్యాధి నుంచి చిన్నారులకు రక్షించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్టాప్ డయేరియా కార్యక్రమం ద్వారా ముఖ్యంగా అయిదేళ్లలోపు చిన్నారులపై దృష్టి సారించాలని, ముందుగానే ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించి.. అవసరమైనప్పుడు ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని ఏ విధంగా తయారు చేయాలో, ఉపయోగించాలో వివరించాలని సూచించారు. మరణాలు సంభవించకుండా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, డీఐవో డా. అమృత, డీఎల్‌ఏటీవో డా. జె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సోమవారం మాండ్ కంట్రోల్ రూమ్‌లో డెంగ్యూ, మలేరియా నివారణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఎక్కువగా ఎదుర్కొంటున్న సమస్య డెంగ్యూ, మలేరియా మరియు సీజనల్ వ్యాధులు అవి నివారించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ, హెల్త్ సెక్రటరీలు, మలేరియా వర్కర్లు ఏఎన్ఎం లు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, దోమల నివారణకు నిర్వహిస్తున్న యాంటీ లార్వే ఆపరేషన్లు, ఎం ఎల్ ఆయిల్స్ స్ప్రే, అబెట్ స్ప్రేలు చేస్తున్నారని, దోమలు పెరగకుండా ఉండేందుకు మురుగులేదా వర్షపు నీటి నిలువలు ఎక్కడా లేకుండా చూసుకుంటున్నట్లు తెలిపారు. స్టాప్ డయేరియా నినాదంతో, డయేరియా నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు, చీఫ్ సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి.సృజన, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ పి.రత్నావళి, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్ పాల్గొన్నారు.

16 ఫిర్యాదులు స్వీకరణ

కమాండర్ కంట్రోల్ రూమ్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మొత్తం 16 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వప్నిల్ మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు ఇదొక మంచి అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీకి నూతన సభ్యుల ఎన్నిక కోసం వైసిపి, టిడిపి నుంచి పలువురు అభ్యర్థులు (కార్పొరేటర్లు) తమ నామినేషన్లను సోమవారం దాఖలు చేశారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ జనరల్ (ఎసిజి)కు అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను అందజేశారు. అధికార వైసిపి తరపున అంబడిపూడి నిర్మలకుమారి (2వ డివిజన్), భీమిశెట్టి ప్రవల్లిక (3వ డివిజన్), వల్లూరి ఎన్‌డిఎస్‌మూర్తి (33వ డివిజన్), మహ్మద్ ఇర్ఫాన్ (41వ డివిజన్), బాపతి కోటిరెడ్డి (43వ డివిజన్), ఈశ్వరపు దేవి (57వ డివిజన్), అత్తులూరి ఆదిలక్ష్మీ (48వ డివిజన్), భీమిరెడ్డి శివ వెంకటజానారెడ్డి (30వ డివిజన్) నామినేషన్లు దాఖలు చేయగా, ప్రధాన ప్రతిపక్షం టిడిపి నుంచి చంద్రగిరి రామమోహన్‌రావు (32వ డివిజన్) నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన మంగళవారం మధ్యాహ్నం 11 గంటల నుంచి 12 గంటల మధ్య ఎసిజి ఛాంబర్‌లో జరగనుంది.

ఆకతాయిల నుండి కాపాడండి

ప్రజాశక్తి-వన్‌టౌన్: వించిపేట ఏనుగుల వారి వీధి చర్చి దగ్గర కొంతమంది ఆకతాయి యువకులు నిర్మానుష్యం ప్రాంతాన్ని ఎంచుకొని రాత్రి వేళల్లో గంజాయి తాగటం, సమయం సందర్భం లేకుండా రోడ్డుకి అడ్డంగా నిలబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయటం వంటి కార్యక్రమాలు చేస్తున్నా పోలీసులు పట్టించుకున్న పరిస్థితి లేదని ఎం.సి.పి.ఐ.(యు) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఖాదర్ బాషా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలు తిరగలేని పరిస్థితి దాపురించిందన్నారు. ముఖ్యంగా మహిళలు భయపడుతున్నారని తెలిపారు. ఆకతాయిల పరిస్థితి రోజు రోజుకి శతిమించుతోందన్నారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ఉన్న మహిళల ఇళ్ళ తలుపులు కొడుతున్నారని, అంతేకాకుండా కరెంటు తీయటం కూడా చేసి విద్యుత్‌కి అంతరాయం కల్గిస్తున్నారని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు.

మొదటిపేజీ తరువాయి

ప్రజారోగ్యం ప్రాథమిక హక్కుగా ఉండాలి

నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్య వైద్యాధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి ఆవిష్కరించారు. ముందుగా ప్రజా వైద్యులు డాక్టర్ బిసి రాయ్ చిత్రపటానికి డాక్టర్ సమరం, ప్రజాశక్తి సాహితీ సంస్థ పూర్వ చైర్మన్ కొరటాల సత్యనారాయణ చిత్రపటానికి ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో వైద్యసేవలందిస్తున్న పలువురు ప్రముఖ డాక్టర్లను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సభలో సమరం మాట్లాడుతూ ప్రతి మనిషికీ జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు. అలాగే ఆరోగ్యం అనేది కూడా ప్రజల ప్రాథమిక హక్కుగా ఉండాలన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లయినా ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దుస్థితిలో ప్రభుత్వాలున్నాయని విచారం వ్యక్తం చేశారు. నీటి కాలుష్యం, జల కాలుష్యం, వాతావరణ కాలుష్యంతో ప్రజలు పలు రకాల జబ్బుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యం విషయంలో కేరళ రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఆ రాష్ట్రం 9 శాతం నిధులు కేటాయిస్తోందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా వైద్యరంగానికి 2.4 శాతం మించి బడ్జెట్ కేటాయించడం లేదన్నారు. మతాశిశు మరణాలు, బాలింతల మరణాల రేటు ఇతర దేశాల కన్నా మన దేశంలోనే ఎక్కువుగా ఉండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సగటు మనిషికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి ఇల్లు, మెరుగైన ఉచిత వైద్యం అందించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని విస్మరించి ఆలయాల నిర్మాణం పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడం శోచనీయమన్నారు.

ప్రమాదంలో ప్రజల ఆరోగ్యం
ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్

ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ మాట్లాడుతూ ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా చేపట్టే ఉద్యమాలకు, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ప్రజాశక్తి వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. జీవన విధానం, మనిషి మానసిక స్థితి, ఆహార నియమాలు పూర్తిగా మారుతున్న నేటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందన్నారు. కనీసం వ్యాయామం చేసే పరిస్థితి కూడా లేకుండా పోతోందన్నారు. వైద్యులకు ఆదర్శంగా ఉన్న డాక్టర్ బిసి రాయ్ ప్రజా వైద్యుడేగాక ప్రజాసేవకుడని అన్నారు.

జీవన విధానంలో మార్పులు చేసుకోవాలి : సిఎంఒహెచ్ రత్నావళి

నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ముఖ్య వైద్యాధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ పి రత్నావళి మాట్లాడుతూ కోవిడ్ కాలంలో అనేక మంది వైద్యులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి వైద్య సేవలందించారని గుర్తుచేశారు. జీవన విధానంతోపాటు ఆహార అలవాట్లలో మార్పులు చేసుకుంటే కొంత వరకు వ్యాధుల బారి నుండి దూరంగా ఉండొచ్చన్నారు. ప్రతి సంవత్సరం డాక్టర్స్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ప్రజాశక్తి సేవలు అభినందనీయమని అన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి
మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నగరంలో అతిసారతో సుమారు 10 మంది వరకు చనిపోవడం, వందలాది మంది అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు నగర పాలక సంస్థ చర్యలకు ఉపక్రమించాలని కోరారు. స్వచ్ఛమైన మంచినీరు ప్రజలకు అందించాలన్నారు. డాక్టర్ మాకినేని కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత స్పీడు యుగంలో జీవన విధానంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల అనేక కొత్త కొత్త జబ్బులు వస్తున్నాయన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే జీవన శైలిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మమాసభ అదనపు ప్రధాన కార్యదర్శి జి.రామమోహనరావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రజాశక్తిని అభినందించారు. శ్రీ ప్రత్యూష సూపర్ స్పెషాలిటీ వైద్యులు డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ యూట్యూబ్‌లో చూసి అనవసర వైద్య పరీక్షలు, సొంత వైద్యం చేసుకుని చేతులు కాల్చుకోవద్దని సూచించారు. ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎంబి.నాథన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి హెల్త్ యూనివర్సిటీ విలేకరి పి.వెంకటేశ్వరరావు తొలుత అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది డి.యోహాన్, సిహెచ్.కృష్ణ ప్రసాద్, డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్, సిహెచ్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో వందలాది మంది ఉచిత వైద్య సేవలు, పరీక్షలు పొందారు. ఉచితంగా మందుల పంపిణీ జరిగింది.



ముగిసిన జవాన్ అంత్యక్రియలు

చేవేంద్ర శివారు ఉప్పరగూడెంకు తీసుకొచ్చారు. నాగరాజు భౌతికకాయాన్ని గ్రామానికి తీసుకురావడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ఫ్లెక్సీలు పట్టుకుని నాగరాజు అమర్ రహే అంటూ జోహార్లు పలికారు. భారతదేశం కోసం సైన్యంలో చేరి ప్రాణాలర్పించిన వీర సైనికుడని కీర్తించారు. 'మీ మరణం వృథా పోదు, మీ త్యాగం ఈ నేల మరవదు' అంటూ నివాళులర్పించారు. నాగరాజు భౌతికకాయాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ డికె బాలాజీ, ఎస్‌పి అద్నాన్ నయం అస్మి, టిడిపి మండలాధ్యక్షుడు చలపాటి ప్రసాద్, తహశీల్దార్ రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. నాగరాజు ఎనిమిదేళ్ల క్రితం ఆర్మీలో చేరారు. 2019లో మంగాదేవితో వివాహం జరిగింది. ఆమె ప్రస్తుతం ఉరివి సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ఏడాది వయసు ఉన్న పాప ఉంది. నాగరాజు సోదరుడు శివయ్య కూడా సైనికుడిగా సేవలందిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ
ఎఫ్.ఎ. నెం. 80/2024

బిట్వీన్ :
నావన ప్రతిభ .... అప్పీలెంట్ / కంప్లయినెంట్
మరియు
థీమ్స్ ఆటోమొబైల్స్, రిప్రజెంటెడ్ మేనేజర్
మాచవరం, మచిలీపట్నం
... రెస్పాండెంట్/ఆపోజిట్ పార్టీ

టు,
థీమ్స్ ఆటోమొబైల్స్, రిప్/మేనేజర్, మాచవరం, మచిలీపట్నం.

పై నెంబర్ అప్పీలులో పై రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తమై ది. 15-7-2024న వాయిదా అయివున్నది సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, వకీలుగారి ద్వారా గానీ పై కమీషన్ వారి ఎదుట ఉదయం 10-30 గం.లకు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచు కొనగలరు. లేనిచో మీపై వ్యతిరేకంగా తీర్మానించబడును.

(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 15-7-2024

జాగర్లమూడి వెంకటేశ్వర ప్రసాద్
అప్పీలెంట్ తరపు అడ్వకేట్,
విజయవాడ. సెల్ : 94406 96216

ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి : మంత్రి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశ రాష్ట్ర అభివద్ధి సాధ్యమని, అందువల్ల ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తమ ప్రభుత్వం కషి చేస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.సోమవారం బందరు మండలం పోతేపల్లి గ్రామంలో మంత్రి జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పోస్టర్లు జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంత్రి విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి వనరులు క్లోరినేషన్ బ్లీచింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. కాచిన నీటిని తాగాలని, ఈ విషయాలపై కరపత్రాలు పోస్టర్లు ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు పీహెచ్సీలు ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రిలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ పైప్లైన్ లీకేజీలు ఎక్కడైనా ఏర్పడితే పంచాయతీ సిబ్బంది దష్టికి తేవాలని కలెక్టర్ సూచిస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జె గీతాబాయి, ఆర్డిఓ ఎం వాణి, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి టి. శివ ప్రసాద్, రూరల్ నాయకులు బండి రామకష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

‘సఖి ’ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : హింసకు గురైన మహిళలు, బాలికలకు అవసరమైన సేవలందించేందుకు 'సఖి' కేంద్రం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు .సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సఖి కేంద్రం గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా మహిళలు గాని బాలికలు గానీ హింసకు గురైతే వెంటనే 181 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ప్రతి ఒక్కరు కలిసికట్టుగా అపుదామని, వారికి అండగా ఉండాలని సూచించారు. మచిలీపట్నంలోని పోర్టు రోడ్డులో సఖి కేంద్రం వన్ స్టాప్ సెంటర్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అందులో హింసకు గురైన మహిళలు బాలికలకు ఐదు రోజులపాటు వసతి సౌకర్యం తో పాటు వైద్య సేవలు, కౌన్సిలింగ్ సేవలు, పోలీస్ సహాయము, న్యాయ సహాయము అందిస్తామన్నారు. ఎవరైనా అవసరమైతే చైల్డ్ హెల్ప్ లైన్ నంబరు 1098, లేదా అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్లు 100 లేదా 112 కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఐసిడిఎస్ పిడి సువర్ణ పాల్గొన్నారు.



జయలక్ష్మికి సత్కారం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి) లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన బందెల ధనలక్ష్మికి పిహెచ్సి సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఇదే హాస్పిటల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ధనలక్ష్మి మరలా ఇదే హాస్పిటల్లో ఉద్యోగ విరమణ చేయడం ఆనందకరమైన విషయం అని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధువులు, ధనలక్ష్మిని, భర్త జయరావును ఘనంగా సత్కరించారు.

పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : పారిశ్రామికాభివృద్ధితోనే జిల్లా అభివద్ధి చెందుతుందని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని, సింగిల్ విండో విధానంలో సత్వరమే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగింది. సమావేశ అజెండాలో పొందుపరిచిన అంశాలకు సంబంధించి వివిధ పరిశ్రమలకు అనుమతులు, ప్రోత్సాహకాల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. మల్లవల్లి, కానూరు, గుడివాడ పారిశ్రామిక వాడల నుండి, ఇమిటేషన్ జ్యూయలరీ పార్క్ నుండి చిన్న మధ్య తరహా పారిశ్రామిక ప్రతినిధులు ఈ సమావేశానికి విచ్చేసి తమ సమస్యలు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు వివరించారు. పారిశ్రామికవేత్తల గ్రీవెన్స్ పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ఉన్న పరిశ్రమల క్లస్టర్లలో సమస్యలు పరిష్కారానికి, క్లస్టర్ల అభివద్ధికి కషి చేస్తామని, కొత్తగా పరిశ్రమల క్లస్టర్స్ ఏర్పాటుకు ముందుకు వస్తే జిల్లా పరిపాలన యంత్రాంగం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, పరిశ్రమల శాఖ డిడి విజయ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జయవర్ధన్, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్, డాక్టర్ రాహుల్ ప్రభాకర్ తదితరులు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైద్య ఆరోగ్యశాఖ వారి సూచనలు ప్రతిఒక్కరూ పాటించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. సోమవారం అవనిగడ్డ పంచాయతీసే వారు సీతయలంక అంగన్వాడీ కేంద్రం ఎదుట వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డయేరియా నిర్మూలనకు ప్రత్యేక కషి చేస్తున్నట్లు తెలిపారు. అతిసార బారిన అవనిగడ్డ నియోజకవర్గం పడకూడదని లక్ష్యంతో ప్రభుత్వ వరంగా డ్రైనేజీల పూడికతీత, త్రాగునీటి పరీక్షలు పరిశుభ్రమైన తాగునీటి సరఫరాకు ప్రత్యేక దష్టి వహిస్తున్నట్లు తెలిపారు. ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. దోమలు, ఈగల నిర్మూలనకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. పారిశుద్ధ్యం కేవలం ప్రభుత్వ బాధ్యత అని భావించకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ డయేరియా క్యాంపియన్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ గెలిచిన అనంతరం తొలిసారిగా సీతా లంక ప్రాంతానికి రావడంతో ఆ ప్రాంతానికి చెందిన మాజీ ఎంపీపీ దిడ్ల ప్రసాద్ న్యాయవాది కర్ర సుధాకర్ మేడికొండ విజయ్ గ్రామస్తులు సత్కరించారు. వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి రాహుల్ ప్రభాకర్ అధ్యక్షతవహించిన ఈకార్యక్రమంలో మోదుమూడి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జన్ను స్నేహ ఎంఎల్హెచ్. పీలు మౌనిక భార్గవి, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు

ప్రతి సమస్యకూ పరిష్కారం : ఎస్పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సమస్యలు ఎదుర్కొంటూ పిర్యాదు చేయడానికి కూడా వెనుకడుగు వేసే ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కాబట్టి ప్రజలు నిర్భయంగా పిర్యాదు చేయవచ్చని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి భరోసా ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫిర్యాదుల జిల్లా ఎస్పీ స్వీకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి సమస్యను మన సమస్యగా భావించి ప్రజలకు చట్ట పరిధిలో, నిర్ణీత సమయంలోపల పరిష్కారం అందించాలన్నారు. జిల్లా నలుమూలల నుండి మొత్తం 35 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పీ కార్యాలయం తెలిపింది.

సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించండి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో శ్రద్ధతో సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ డిఆర్ఓ కే చంద్రశేఖర రావు ఆర్ డి ఓ ఎం. వాణిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 87 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, డిఈఓ తాహెరా సుల్తానా, డిఎంహెచ్ఓ డాక్టర్ గీతాబాయి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, డి.ఎస్.ఓ పార్వతి పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని వినతి

తుఫాన్ లు,అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పెండింగ్ లో ఉన్న నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ లో జరిగిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డికె బాలాజీ నీ కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను నష్టపరిహారం ఇంకనూ కొంతమంది రైతులకు అందవలసి ఉన్నదని వారికి అందేలా చూడాలని, 2020 సంవత్సరం ఏప్రిల్ నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు బంటుమిల్లి కత్తివెన్ను మండలాల్లో దాదాపు 4,500 మంది రైతులకు సుమారు 3 కోట్ల రూపాయలు పరిహారం ప్రభుత్వం ప్రకటించిందని ఆ మొత్తం విడుదల చేయాలని కోరారు. అలాగే మురికి కాలువలలో పూడికలు తొలగించాలని అన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు మలి శెట్టి.శివ రామ్ ప్రసాద్ లు ఉన్నారు.


కలెక్టర్కు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు



కొమ్మారెడ్డి స్కూల్లో డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : నేషనల్ డాక్టర్స్ డే వేడులకను మండలంలోని కొమ్మారెడ్డి స్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాక్టర్స్ వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జీవితం, వైద్య వత్తి గొప్పతనం, వైద్యులు ఈ సమాజానికి చేసే సేవను వివరించారు. ఫ్రీ- ప్రైమరీ ఇంచార్జ్ పి. వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో స్కూల్ సెక్రెటరీ, కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ , స్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీనివాసరావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన క్రిమినల్ చట్టాలపై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : నూతన క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం గన్నవరంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. నూతన క్రిమినల్ చట్టాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరరావు, శీలం వెంకట సాంబశివరావు, తిరి వీధి వెంకయ్య, సతీ సక్కుబాయి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ గన్నవరం శాఖకు అవార్డులు

ప్రజాశక్తి-గన్నవరం : రోటరీక్లబ్ ఆఫ్ గన్నవరం శాఖ అందించిన సేవలకుగాను పలు ఉత్తమ అవార్డులు లభించినట్లు ఆ క్లబ్ అధ్యక్షులు జాస్తి విజయభూషణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జేవీబీ కుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...2023-24 ఏడాదికిగాను రోటరీక్లబ్ ద్వారా చేసిన వివిధ కార్యక్రమాలకుగాను రోటరీ ఇంటర్నేషనల్-3020 ఈ అవార్డులను ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా గోల్డ్ విభాగంలో ఉత్తమ అధ్యక్షులుగా తనకు, కార్యదర్శిగా నర్రా సీతారామారావుకు అవార్డులు వచ్చినట్లు తెలిపారు. అదే విధంగా గోల్డ్ కేటగిరిలో ఉత్తమ క్లబ్ అవార్డు, యూత్ సర్వీసుగాను డైమాండ్ అవార్డు, క్లబ్ సర్వీస్కు సిల్వర్ అవార్డులు దక్కినట్లు చెప్పారు. పబ్లిక్ ఇమేజ్, కమ్యూనిటీ సర్వీసెస్, సభ్యత్వ నమోదు, బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ విభాగాల్లో ప్లాటినం అవార్డులు వచ్చినట్లుగా తెలిపారు.

ఎస్బిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తిపెదపారుపూడి : స్టేట్ బ్యాంక్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంట్రప్రగడ స్టేట్ బ్యాంక్ మేనేజర్ డి రవికుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ స్టేట్ బ్యాంకులో స్టేట్ బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రైతులకు సకాలంలో రుణాలు అందించి వ్యవసాయం ఉత్పత్తులకు తోడ్పాటును అందిస్తున్నట్లు చెప్పారు. ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ చైతన్య, క్యాష్ ఇన్చార్జి ఎం మీనాక్షి పాల్గొన్నారు.

లంక రాజుకు నివాళి

ప్రజాశక్తి చల్లపల్లి : చల్లపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకులు స్థానిక దళితవాడకు చెందిన లంక రాజబాబు(రాజు) ఆదివారం రాత్రి ఆకస్మికంగా మరణించారు. రాజు పార్థివ దేహాన్ని సోమవారం మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. తన ప్రగాఢ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
మంగళవారం 2
జూలై 2024





మాట్లాడుతున్న ప్రజాశక్తి ఎడిటర్ తులసీదాస్



ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న డాక్టర్ సమరం



మాట్లాడుతున్న సిఎంహెచ్ఓ రత్నావళి



మాట్లాడుతున్న డాక్టర్ సమరం





వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న దృశ్యం



మందులు అందిస్తున్న దృశ్యం



ప్రజాశక్తి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుండి మధ్యానం 2 గంటల వరకు జరిగిన వైద్య శిబిరంలో 400 మంది వైద్య సేవలను పొందారు. నగరంలోని పలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి వైద్య ప్రముఖులు హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యూష హాస్పిటల్ నుండి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష ,డాక్టర్ జాస్తి లక్ష్మి ప్రసాద్, వి జీ ఆర్ డయాబెటిక్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రసాద్, క్రేన్ సంతాన సాఫల్యత కేంద్రం నుండి డాక్టర్ అనిత, సంధ్య కంటి వైద్య శాల నుండి డాక్టర్ సుధీర్, ఎం భార్గవ్ రామ్, రమేష్ హాస్పిటల్ నుండి డాక్టర్ భారత్ చంద్ర, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ మమత, డాక్టర్ వెంగబాబు, స్రవంతి హాస్పిటల్ నుండి డాక్టర్ ఎస్.శ్రీనివాస్, డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ అఖిల, పాల్గొని వైద్య సేవలు అందించారు. లలిత స్మైల్ హాస్పిటల్ నుండి డాక్టర్ ఖితిజ్, ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎం.కిరణ్, ఆంధ్ర హాస్పిటల్ నుండి డాక్టర్ వై.రమేష్, పాల్గొని సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది, యంత్రాంగం ఎస్.రమణారావు, వి.హెచ్.రాజు, పి.ఫణికుమార్, ఎన్.మురళీ, లక్ష్మి, జ్యోతి, రాణి, మేరీజోన్స్, పి.రాంబాబు, టి.జి.ప్రకాష్, సాగర్, వీరశేఖర్, రాజు, డి.రవికుమార్, కె.రత్నబాబు, ఎ.వి.నారాయణ, మోహన్, శ్రీనివాస్, ఎన్.భూషణ్ కుమార్, డి.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



సిఎంహెచ్ఓ రత్నావళిని సన్మానిస్తున్న డాక్టర్ సమరం, తులసీదాస్, కాశీనాథ్ తదితరులు



డాక్టర్ సమరం



బి. తులసీదాస్



దోనేపూడి కాశీనాథ్



డాక్టర్ సమరంను సన్మానిస్తున్న దృశ్యం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



శివరామకృష్ణ



ఎంబి నాథన్





పి. వెంకటేశ్వరరావు



రామమోహనరావు

డాక్టర్ ప్రత్యూషా



డాక్టర్ మాకినేని కిరణ్



డాక్టర్ ప్రవీణ్‌ను సత్కరిస్తున్న దృశ్యం





రిజిస్ట్రేషన్ చేస్తున్న దృశ్యం



డాక్టర్ భార్గవ్‌రామ్‌ను సత్కరిస్తున్న దృశ్యం







డాక్టర్ అఖిలాను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ అనితను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ భరత్‌చంద్రను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ కితిష్‌ను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ మాకినతేని కిరణ్‌ను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ మమతను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ ప్రసాద్‌ను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ ప్రత్యుషాను సత్కరిస్తున్న దృశ్యం



డాక్టర్ వెంగబాబునును సత్కరిస్తున్న దృశ్యం

పూర్వ విద్యార్థుల సాయం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణానికి చెందిన సోమవరపు సురేష్, రమ దంపతుల కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా స్థానిక సిద్ధార్థ స్కూల్‌లో 4, 9వ తరగతి చదువుతున్న వారి పిల్లల స్కూల్ ఫీజును దోస్త్ పూర్వ విద్యార్థులు (1987 – 90) సంఘ సభ్యులు ప్రిన్సిపల్ యు.చక్రపాణి సమక్షంలో సోమవారం వారికి అందజేశారు. 2024-25 విద్యా సంవత్సరం మొత్తం దోస్త్ సభ్యులు చెల్లించటం పట్ల ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సభ్యులు దుక్కిపాటి మురళీ కృష్ణ, చిత్తలూరి సోమశేఖర్, వరసా నైహాజీ, యలమంచిలి నాగమల్లే శ్వరరావు, కొత్తగుండ్ల సురేష్, గుడివాడ నరేంద్ర, గట్ల మురళీ కృష్ణ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి



సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్‌లో నెలకొన్న శానిటేషన్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు విఎంసి అధికారులను కోరారు. ఈ సమస్యపై బి.సత్యబాబు ఫిర్యాదు మేరకు అప్పలస్వామి స్ట్రీట్‌లో డ్రైనేజీ సమస్యను సర్కిల్-వన్ జోనల్ కమిషనర్ కీర్తన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ఔట్‌ఫాల్ డ్రైనేజీ లెవెల్ నిర్మాణం జరగకపోవడం వలన రెగ్యులర్‌గా శానిటేషన్ నిర్వహణ లేనందువలన అపరిశుభ్రతకుత నిలయంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు దోమలు వద్ధి ఆందోళనకారంగా మారుతుందని తెలియపరిచారు. వెంటనే డ్రైనేజీ లెవెల్ నీరు పారుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో ఎ.ఎమ్.హెచ్. సురేష్ శానిటరీ దుర్గారావు పాల్గొన్నారు.

దుర్గమ్మకు బంగారు గాజులు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అలంకరణ నిమిత్తం పాదూర్ ఓ.ఎంఆర్, చెన్నైకి చెందిన ఎన్.ఎన్. గీతా కష్ణ 15 గ్రాముల బరువు గల రెండు బంగారు గాజులను సోమవారం ఆలయ డిఈవో లీలాకుమార్‌ని కలిసి దేవస్థానానికి విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

జాతీయ కుస్తీ పోటీలకు రోహిత్

ప్రజాశక్తి- వన్‌టౌన్ : ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉధంసింగ్‌నగర్‌లో జరిగే సబ్ జూనియర్ జాతీయ రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన ఎన్.రోహిత్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రోహిత్ కుమార్ 71 కేజీల గ్రీకో రోమన్ విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రోహిత్ కుమార్ ఎస్‌కెపివిపి హిందూ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు.

'శ్రీవిద్యాంజలి'లో యూనిఫాం పంపిణీ



యూనిఫాం అందజేస్తున్న ఎంఎల్ఎ సుజనా, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి- వన్‌టౌన్ : నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సంద ర్భంగా విద్యాధరపురం చిలిపేటలో గల శ్రీ విద్యాంజలి హైస్కూల్ విద్యార్థు లకు సోమవారం పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి చేతులమీదుగా ఉచిత యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో సంస్కారవంతమైన విద్య అభ్యసించాలని అన్నారు. విద్యార్థులు ఉన్నత భావాలను అలవరచుకునే విధంగా వారిని తీర్చిదిద్దాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాదాపు 225 మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసినట్లు తెలిపారు. సభానంతరం ఎమ్మెల్యే సుజనా చౌదరికి ఆత్మీయసత్కారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంఎస్. బేగ్ ఖదీర్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఎస్‌కె. సలీం పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ కేసుపై నిరసన



కంచికచర్లలో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లలో హిట్ అండ్ రన్ కేసును రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో పలు ఆటో స్టాండ్ల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బి.జె.పి ప్రభుత్వం వచ్చిన తర్వాత భారతీయ న్యాయ సంహిత చట్టంను 2024 జూలై 1 నుండి అమలు చేయాలని నిర్ణయించిందని ఈ చట్టంలో ప్రమాదాలు జరిగి డ్రైవర్ హిట్ అండ్ రన్ అయితే 7 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించాలని రూపొందించటం దారుణమన్నారు. ఎన్నికల్లో మరోసారి గెలిచిన బి.జె.పి ఈ చట్టాన్ని అమలు చేయడానికి ఏక పక్షంగా నిర్ణయించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భూషణం, ఆటో యూనియన్ నాయకులు భగవాన్, శౌరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** హిట్ అండ్ రన్ కేసును రద్దు చేయాలని కోరుతూ కొండపల్లి పారిశ్రామిక వాడలోని హెచ్.పి.సిఎల్ చార్మినార్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. హాజరైన సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత చట్టంను వ్యతిరేకిస్తూ 2024 జనవరిలో దేశవ్యాప్తంగా రవాణా రంగంలో ఉన్న యజమానుల అసోసియేషన్లు డ్రైవర్లు, కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసాయన్నారు. సిఐటియు కార్యదర్శి యం మహేష్ హెచ్‌పిసిఎల్ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ సుందరరావు, సెక్రటరీ పి.శేషగిరిరావు సభ్యులు రామకృష్ణ రమేష్ సాంబయ్య రాంబాబు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** భారతీయ న్యాయ సాహిత్య చట్టం 2023 క్లాజు (106) (1) (2) లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నందిగామ సిఐటియు రాఘవాపురం ,కమ్మవారిపాలెం, గోళ్ళమూడి ఆటో స్టాండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు, అనీలు, రమేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

4న బంద్ జయప్రదం చేయాలి : ఎ స్ఎఫ్ఐ



తిరువూరులో సమ్మె నోటీసు ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - తిరువూరు : ఈ నెల 4న జరగనున్న దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి చెరుకు మోహన్ కృష్ణ, నరసింహారావు విద్యాసంస్థలకు విజ్ఞప్తి చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. నీట్ స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం బంద్ నోటీసులు అందజేశామని మోహన్ కృష్ణ, నరసింహారావు తెలిపారు. **కంచికచర్ల :** నీట్ నెట్ పరీక్షల లీకేజ్ పై సమగ్ర విచారణ జరపాలని అసమర్థత (ఎన్‌టిఎ)ను రద్దు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 4న దేశవ్యాప్తంగా ఎల్ కేజీల నుండి పీజీ వరకు విద్యాసంస్థలు బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీఅక్షర కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ బంద్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపినాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ నెట్ లీకేజీలో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా నాయకురాలు, జాహిదా, కంచికచర్ల మండల నాయకులు మాధవ్, గోపి, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పింఛన్లు అందజేత



ఇబ్రహీంపట్నంలో పింఛన్లు అందజేస్తున్న కలెక్టర్ సృజన, ఎంఎల్ఎ వసంత



వన్‌టౌన్‌లో అందజేస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి- విజయవాడ : కలెక్టర్ సజన..మైలవరం, విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాల పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జక్కంపూడి కాలనీ, ఫకీర్ గూడెం, గిరిపురం ప్రాంతాల్లో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెంచిన పెన్షన్ మొత్తాన్ని సరైన విధంగా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు సృజన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** విజయవాడ రూరల్ మండలంలోని జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనతో కలసి, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు పింఛన్ పంపిణీ చేశారు. ముందుగా కలెక్టర్ సజన గారిని ఘనంగా స్వాగతించి, శాలువా కప్పి సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. **భవానీపురం :** 42వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో ప్రియదర్శిని కాలనీలో పర్యటనలో భాగంగా శాసనసభ్యులు సుజనా చౌదరి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉత్తరాంధ్ర ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు కలిసి 52వ డివిజన్ సచివాలయం నెంబర్ : 114 మల్లికార్జున పేట నాలుగు పంపులు సెంటర్ వద్ద తల్లి లాంటి వృద్ధురాలిని పూలమాలతో సత్కరించి పాలతో కాళ్ళను కడిగి రూ. 7 వేలు పెన్షన్ అందజేశారు. **వన్‌టౌన్ :** 50వ డివిజన్లో సిపిఎం ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు వద్దులు, వితంతు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రెటరీ, వీఆర్వోలు, డివిజన్ సిపిఎం నాయకులు పి రాజు, సిహెచ్ దుర్గా రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** తాతకుంట్లలో సోమవారం ఉదయం 6 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించి టెన్షన్ పంపిణీ ప్రారంభించారు. **కంచికచర్ల :** కంచికచర్ల అంబేద్కర్ నగర్ అరుంధతి కాలనీల్లో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పెన్షన్ పంపిణీ చేశారు. **పెనుగంచిప్రోలు :** స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, అధికారులు, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు పంపిణీ చేశారు. **వత్సవాయి :** చిట్యాల గ్రామ పార్టీ అధ్యక్షులు రాంబాబు, కన్నివేడు తెలుగు యువత నాయకులు కర్నాటి రఘు మండలంలో పింఛన్లు పంపిణీ చేశారు. **గంపలగూడెం :** నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం పెంచిన పింఛన్లను సోమవారం లబ్ధిదారులకు అందజేసినట్లు మండల టిడిపి అధ్యక్షులు రేఖ, వీరారెడ్డి తెలిపారు. మండల పరిధిలో పలుచోట్ల పర్యటించి, పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కోట పుల్లమ్మ, పట్టణ అధ్యక్షులు కాజా రవికుమార్, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ అధికారి జి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** మండలంలో పెంచిన పింఛన్లు లబ్ధిదారులందరికీ అందజేశారు. **తిరువూరు** తిరువూరు 9వ వార్డులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పింఛన్ పంపిణీ ప్రారంభించారు. **వీరులపాడు :** జుజ్జూరులో నందిగామ ఎంఎల్ఎ సౌమ్య ఎన్టీఆర్ భరోసా కింద పెంచిన పెన్షన్లను పంపిణీ చేశారు. **మైలవరం :** మండలంలో స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. **జగ్గయ్యపేట :** మండలంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పంపిణీ చేశారు.

6 అతిసార కేసులు నమోదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ప్రాంతంలో సోమవారం కొత్తగా 4 డయేరియా కేసులు నమోదైనట్లు వైద్యులు డాక్టర్ ఎన్.అనిల్ కుమార్ తెలిపారు. వీరిలో జగ్గయ్యపేట డాంగే నగర్‌కు చెందిన బాలుడు రావూరి పాల్ బెంజమెన్, చిల్లకల్లుకు చెందిన మల్లెల జోస్నా, షేర్ మహమ్మద్ పేటకు చెందిన కె.లోకేష్, వత్సవాయి మండలం గోపినేనిపాలెం చెందిన వబ్బనబోయిన గోపి, కాకా నగర్ కు చెందిన పి ఉదయ కుమారి జి ఉపేంద్ర అతిసార బారిన పడ్డారు. రావూరి పాల్ బెంజిమెన్, వబ్బనబోయిన గోపిలను విజయవాడకు పంపించినట్లు, ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో 4 డయేరియా యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలిపారు.

పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పద్మావతి నగర్‌లో వేదాద్రి గ్రామానికి చెందిన వల్లపునేని శ్రీనివాసరావు పెట్రోల్ బంక్‌ను మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్టేట్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2024 నేషనల్ సెలక్షన్స్ టోర్నమెంట్‌కు రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల ఆటల పోటీలను, ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల శనివారం జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఈ ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు రఘురామ్ అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు నెట్టెం శ్రీ రఘురామ్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, నూజివీడు నియోజకవర్గ పరిశీలకుడు గింజుపల్లి రమేష్, కళ్యాణం సూర్యప్రకాష్ ఇండోర్ స్టేడియం మేనేజర్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మేడూరు సీతారామయ్య, ఏపీ కిక్ బాక్సింగ్ సెక్రెటరీ నరేంద్రాచారి, కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ వాకా భరత్ కుమార్ పాల్గొన్నారు.

దాడులకు పాల్పడిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : నియోజకవర్గ వ్యాప్తంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ధ్వంసం చేస్తున్న నీచులను కఠినంగా శిక్షించాలని తిరువూరు నియోజకవర్గ ఆ పార్టీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాసు డిమాండ్ చేశారు. మండలంలోని కొనిజర్ల గ్రామంలో గల వైఎస్ఆర్ విగ్రహం చేతిని వేరు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. సోమవారం సంఘటన స్థలానికి చేరుకొని స్వామి దాసు ఇటువంటి నికృష్ట పనులకు పాల్పడే వ్యక్తులను ఈ సమాజంలో కఠినంగా శిక్షించాలన్నారు. అనేక చోట్ల ఇటువంటి దాడులకు పాల్పడటం అనాగరికంగా పేర్కొన్నారు.

సౌకర్యాల కల్పనపై సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు మహామండపం నాల్గో అంతస్తులోని కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయంలో ఆలయ ఈ.ఈ.లు, అన్ని విభాగాల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు.



అవనిగడ్డలో పింఛన్లు అందజేస్తున్న మండలి

పెంచిన పింఛన్లు పంపిణీ

మంత్రులు, ఎంఎల్ఎలు, కలెక్టర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేత

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం స్థానిక 27వ డివిజన్ నబిఖానా నూరుద్దీన్ పేటలో నూరు శాతం అంగవైకల్యం కలిగి, మంచానికే పరిమితమైన సీమ ఫర్విన్ కు ఎన్టీఆర్ భరోసా క్రింద రు.15 వేల రూపాయల పింఛను మొత్తాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, అధికారులతో కలిసి మంత్రి అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ సెంటర్ వద్ద 4వ డివిజన్లో వద్దురాలు కాగిత రాధమ్మ తదితర లబ్ధిదారులకు మంత్రి, కలెక్టర్ పింఛన్లు అందజేశారు. **అవనిగడ్డ :** అవనిగడ్డలో పింఛన్ల పంపిణీ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. గాంధీ పురం ఎస్సీ కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. **గన్నవరం :** గన్నవరంలో సోమవారం పింఛన్లను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పంపిణీ చేశారు. కొత్తపేటలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పామర్రు ఎమ్మెల్యే వర్ధ కుమార్ రాజా పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. **గూడూరు :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం పోసినవారిపాలెం పంచాయతీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందజేశారు. **ప్రజాశక్తి చల్లపల్లి :** మండలంలో పింఛన్ల పంపిణీలో కొద్ది సమయం పాటు సర్వర్లు పనిచేయకపోవడంతో పంపిణీదారులు విసుగుచెందారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, మొర్ల శివ ఎంపీపీ కోట విజయ రాధిక, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి మండల పార్టీ మాజీ అధ్యక్షులు నిడమానూరు దిలీప్ కుమార్, రావి చంద్రశేఖర్ (చిట్టి) వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకులు జల్లూరి ప్రసాద్, జనసేన,గ్రామ శాఖ బాధ్యులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** ఎంపీడీవో నాగేశ్వరరావు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో సచివాలయ, పంచాయతీ సిబ్బందితో అందించినట్లు తెలిపారు. **కంకిపాడు :** తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి సాలిపేట,మహాలక్ష్మి నగర్, సచివాలయం 2 శాసనసభ్యులు బోడే ప్రసాద్ మరియు అధికారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. **ఉయ్యూరు :** ఉయ్యూరు 12, 13, 14, 15 వార్డుల్లో లబ్ధిదారులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పింఛన్లు అందజేశారు. **పెడన :** మండల పరిధిలోని చెన్నూరు పంచాయతీ తాళ్లచెరువులో మాదిరెడ్డి దుర్గమ్మ, చేవేంద్రపాలెంలో ఉచ్చుల భాస్కరరావు, కొండేటి పద్మావతిలకు ఇంటి వద్దనే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన వెంట ఆర్డిఓ ఎం వాణి, ఎంపీడీవో పి.రెడ్డయ్య ఆర్ఐ మణికుమార్, సంక్షేమ కార్యదర్శి లతీఫ్ ఉద్దీన్ షరీఫ్, సర్వేయర్ ఆరిఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, వీఆర్వో యోధ, వీఆర్ఏ శివకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** తరచూ కురుస్తున్న వర్షాల కారణంగా మురికి కాలువలో గుర్రపు డెక్క, తూడు పూడిక చర్యలను సోమవారం నిర్వహించినట్లు గ్రామ కార్యదర్శి ఏ.జె.ఎల్.నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు తగు చర్యల నిర్వహణలో భాగంగా సురక్షిత తాగునీటిని సరఫరా చేయటం, మురుకునీరు ఎక్కడ నిలువ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లను పరిశుభ్రపరచి బ్లీచింగ్ చల్లినట్లు తెలిపారు. పజాశక్తి - గుడివాడ : గుడివాడ 27, 29 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రూ.7వేల పింఛన్ నగదును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పాల్గొన్నారు.



కంకిపాడులో...

పని చేయని సర్వర్

గన్నవరం : బాపులపాడు మండలం బండారు గూడెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి సర్వర్ పనిచేయక పోవడం తో ఇబ్బంది కలిగింది. కొన్ని గంటలపాటు పంపిణీ కార్యక్రమం నిలిచిపోయింది. పెన్షన్ దారులు ఆందోళన చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు బర్రె లెనిన్ పింఛనుదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పంపిణీ సక్రంగా ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు.

పుస్తకాలు, ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - గన్నవరం : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం ఆర్పిహెచ్ కాలనీ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అందరికి గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నండమూరి కృష్ణ ప్రసాద్ తన సొంత నిధులు సుమారు రూ.20 వేలు విలువచేసే నోట్ బుక్స్ బేసిక్ నీడ్స్ అందజేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్ బేసిక్ నీడ్స్ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా అనిత, గ్రామ కమిటీ అభివృద్ధి చైర్మన్ గుండపనేని ఉమావరప్రసాద్, ఉప సర్పంచ్ లంక అజయ్ పాల్గొన్నారు.

వైద్యులకు సత్కారం

ప్రజాశక్తి - చల్లపల్లి : ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రమేష్ హాస్పిటల్స్ డాక్టర్ అనూష ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ మాజేటి అమరవాణి, మంచి కంటి వెంకట సత్య కిరణ్ ట్రెజరర్, జ్యోతి, అద్దేపల్లి సాయి లక్ష్మి, గోళ్ల చైతన్య, వాసవి క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు. **గన్నవరం :** ప్రాణదాతలు డాక్టర్లు అని లైన్స్‌క్లబ్ ఆఫ్ గన్నవరం ప్రెసిడెంట్ దండమూడి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవియాన్ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ వైద్యులు ఇ.రూపిస్ లక్ష్మి, వి.వెంకటేష్ లను ఘనంగా సన్మానించారు.

ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి - కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి)లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన బందెల ధనలక్ష్మికి పిహెచ్‌సి సిబ్బంది సోమవారం ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఇదే హాస్పిటల్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ధనలక్ష్మి మరలా ఇదే హాస్పిటల్లో ఉద్యోగ విరమణ చేయడం ఆనందకరమన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధువులు, ధనలక్ష్మి, జయరావు దంపతులను సత్కరించారు.

డిగ్రీ కళాశాలకు కంప్యూటర్లు బహూకరణ

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ22 లక్షల విలువైన ఖరీదైన 43 హెచ్‌పి కంప్యూటర్లను రూ.సా.నిధులతో కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ వారు అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి తెలిపారు. బీఎస్సీ కంప్యూటర్స్ బీకాం కంప్యూటర్స్ విద్యార్థులతో పాటు అన్ని గ్రూపులకు చెందిన విద్యార్థులు ఈ కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యాన్ని వినియోగించుకొని సమకాలీన కోర్సులు నేర్చుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. మార్కెట్లో అందుబాటులో ఉన్న వివిధ ఆన్లైన్ కోర్సులను వినియోగించుకొని సాఫ్ట్వేర్ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సువర్ణ అవకాశమని ప్రిన్సిపాల్ తెలిపారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అభినందనీయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించడం అభినంద నీయమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత ఆధ్వర్యంలో నగరంలోని వరుణ్ హెల్త్ సెంటర్ ఆవరణలో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వత్తి ఉన్నతమైనదని చెప్పారు. పేద ప్రజలకు వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్న వరుణ్ హెల్త్ సెంటర్ నిర్వాహకులను, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీ.సత్యనారాయణ, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ డాక్టర్ ఏ.శరబందిరావు, జోన్ చైర్‌పర్సన్ తోట పద్మనాభరావు మాట్లాడారు. వరుణ్ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, లయన్స్ క్లబ్ సభ్యులు సత్కరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస ప్రసాద్, కార్యదర్శి కోటా ఫణి, కోశాధికారి జె.శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్‌కు అవార్డులు

ప్రజాశక్తి - ఉయ్యూరు :


ఉయ్యూరు రోటరీక్లబ్బు రోటరీ జిల్లా 3020 స్థాయిలో 2023-2024 సంవత్సరానికి బెస్ట్ క్లబ్ డైమండ్ అవార్డుతో పాటు పలు అవార్డుల అభించాయి. సోమవారం స్థానిక క్లబ్ కార్యాలయంలో క్లబ్ సభ్యులు అవార్డుల వివరాలు తెలిపారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ, పోలియో నిధికి విరాళాల సేకరణ తదితర విభాగాలలో 20కు పైగా అవార్డులు లభించినట్లు అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్ తెలిపారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా చక్కని ప్రతిభ కనపరచిన వెంకటేశ్వరరావుకు జిల్లా స్థాయిలో సిల్వర్, సుబ్రమణ్యంకు జిల్లా స్థాయిలో గోల్డ్ అవార్డుతో జిల్లా గవ ర్నర్ విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రావూరి సుబ్బారావు సత్కరించినట్లు తెలి పారు. అదేవిదంగా సయ్యద్ అనీస్ కు జిల్లా స్థాయిలో ప్లాటినం అవార్డును సినీ హీరో యిన్ ప్రణీత, రావూరి సుబ్బారావు అందించినట్లు తెలిపారు.

మదర్సాలో బాలిక మృతిపై సమగ్రంగా విచారించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :

విజయవాడ అజిత్ సింగ్ నగర్ మదర్సాలో కరిష్మా మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, నిజానిజాలు వెలికి తీయాలని ముస్లిం పర్సనల్‌లో బోర్డు రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా కోరారు. మృతి చెందిన బాలిక తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు తమకు అండగా నిలవాలని, బాలిక మృతిపై పూర్తి విచారణ జరిపించాలని అండగా ఉండాలని కోరుతూ ఆదివారం రాత్రి అల్తాఫ్ రజాను కలిశారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. అల్తాఫ్ రజా మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇలాంటి మదర్సాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, అజిత్ సింగ్ నగర్ మదర్సా బాలిక మృతి సంఘటనపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు.

డిజిటల్ సేవలతో ఆర్థిక పురోగతి



శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : డిజిటల్ సేవల ద్వారా సహకార సంఘాల ఆర్థిక పురోగతి సాధ్య పడుతుందని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. డిజిటల్ ఇండియా కార్యక్రమం లో భాగంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ అండ్ నాబార్డ్ సమన్వయంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఈ సంఘములను కామన్ సర్వీస్ సెంటర్స్‌గా సభ్యులకు సేవలు అందించేందుకు వీలుగా కృష్ణా జిల్లాలో సోమవారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములు ఈ కామన్ సర్వీస్ సెంటర్స్ పోర్టల్ ద్వారా ప్రభుత్వపరమైన సేవలు, నైపుణ్యతారంగం, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాలకు సంబంధించిన ఆన్‌లైన్ సర్వీసెస్ అందించడం ద్వారా సంఘానికి ఆర్థిక వనరులను సమకూర్చుకున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులకు విభిన్న సేవలను సకాలంలో అందించడానికి దోహద పడుతుందన్నారు. ఈ పోర్టల్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 32 సేవలు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 174 సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. కృష్ణా జిల్లాలో ఈ నెలలో 1-5 తేదీలలో నిర్వహించబోతున్న ఈ శిక్షణ కార్యక్రమాలలో 268 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించిన సిఇఒలు, డేటా ఆపరేటర్స్ పాల్గొంటారని జిల్లా సహకార అధికారి చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.

హక్కులు సాధించేందుకు పోరాటాలే మార్గం



మాట్లాడుతున్న గోపాలరావు

పామర్రు : పామర్రు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ మూడో మహాసభ పామర్రు సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాల్‌రావు హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు మత్తి పాండురంగారావు సిఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల కాలంలో మరణించిన కార్మిక సోదరులకు సంతాపం తెలిపి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.వి. గోపాల్ రావు గారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బిల్డింగ్ రంగ కార్మికులకు తీరని అన్యాయం చేశారని, దానికి తగ్గ ఫలితం అనుభవిస్తున్నారని అన్నారు. కాబట్టి మన హక్కులను సాధించుకోవాలంటే పోరాటాలే శరణ్యమన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాని కార్యదర్శిగా చేబ్రోలు రామ్మోహన్.అధ్యక్షులుగా:- బడే కేశవరావు. (అప్పారావు) ట్రెజరర్:- గోలి సత్యనారాయణ (సత్తిపండు). బొడ్డు ఆంజనేయులు (సహాయ కార్యదర్శి). పరసా వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు). మొత్తం 11 మందితో మండల కమిటీ ఏర్పడింది. సిఐటియు డివిజన్ కార్యదర్శి ఓ గంగాధర్. బిల్డింగ్ యూనియన్ రాష్ట్ర నాయకులు వేము పెదబాబు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు చొప్పగట్ల రమేష్. ఇంటి రాజు. ముళ్ళపూడి విల్సన్ మరియు ఎలక్ట్రికల్ వర్కర్స్ పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులు

మొదటి సంవత్సరంలోనే అద్భుతమైన ఫలితాలు

లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తంగేళ్ల వెంకటేశ్వర రాజు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రస్థాయిలో మూడు, ఐదు ర్యాంకులతో, జిల్లా, పట్టణ స్థాయిలో ఎంపిహెచ్ (ఎఫ్), ఎంఎల్‌టి, ఎల్‌ఎంఅండ్‌డిటి కోర్సుల్లో మొదట ర్యాంకు సాధించటం అభినందదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ తంగేళ్ల వెంకటేశ్వరరాజు తెలిపారు. ప్రజాశకితో వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ ఈ ఫలితాల సాధనకు తల్లిదండ్రుల నమ్మకం, విద్యార్థులకు అధ్యాపక బృందం ప్రోత్సాహం వీరు విద్యార్థులపై ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని దాన్ని అమలు చేయడంతో ఈ ఫలితాలు సాధనకు అవకాశం దక్కిందని అన్నారు. ఈ విజయాల సాధనలో ఈ కళాశాల యాజమాన్యం నిరంతరం కళాశాలకు, విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు సమకూర్చడంలో ఎక్కడ వెనకడుగు వేయకపోవడం వల్ల ఈ ఫలితాల సాధనకు అవకాశం లభించిందన్నారు. మొదటి సంవత్సరం నుండి ప్రతి విద్యార్థి వారి కోర్సులకు సంబంధించిన శిక్షణ కోసం వివిధ ఆస్పత్రులు వివిధ లేబరేటరీలు, పాల కేంద్రాలను సందర్శించడమే కాకుండా నిరంతరం వారికి కావాల్సిన ఉపాధికి అవసరమైన శిక్షణ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఫలితాల సాధనలో విద్యార్థులు, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందాలను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సంవత్సరం నుండి కళాశాల లక్ష్యంగా ప్రతి విద్యార్థి వారి కోర్స్ సమయమందే ఉద్యోగ, ఉపాధికి అర్హత సాధించే విధంగా వారిని తయారు చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్టు తెలిపారు.



మార్చి 2024 ఇంటర్ ఒకేషనల్ పరీక్ష ఫలితాలలో 500 మార్కులకు గానూ 300కు పైబడి అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ఎం అండ్ డిటిలో తమ కళాశాల విద్యార్థి ఎంతోని ఎన్‌టోని 472/500, ఎంపిహెచ్ డబ్ల్యు (ఎఫ్) కె.శైలజ 458/500, ఎంఎల్‌టిలో పి.రాణి 456/500 మార్కులు సాధించారన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు తమ కళాశాలలో నర్సింగ్ మెడికల్ ల్యాబ్ విద్యుత్, పాడి పశుసంవర్ధక రంగాల్లో ఇంటర్ అర్హతతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 100శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలతో కోర్సులు అందిస్తున్న కళాశాల తమ లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల అన్నారు. తమ కళాశాలకు విద్యార్థుల సౌకర్యార్థం బస్ పాస్ సౌకర్యం ఉందని, ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. 100శాతం జాబు ఓరియెంటెడ్ 1 కోర్సులు కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు తమపై నమ్మకం నుంచి తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనున్న తమ కళాశాల లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల అన్నారు. ఇంటర్ పూర్తి విద్య కోర్సులు పూర్తి చేసిన వారికి అప్రెంటిస్ సౌకర్యం కింద కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో నెలకు రూ.7 వేల చొప్పున విద్యార్థులకు స్టైఫండ్ ఇస్తున్నట్లు తెలిపారు.



నివాళులర్పిస్తున్న కాశీనాథ్, తదితరులు

వెహికల్ డిపో మున్సిపల్ క్లీనర్స్ కమిటీ అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : వెహికల్ డిపో మున్సిపల్ యూనియన్ క్లీనర్స్ కమిటీ అధ్యక్షులు ఇమాన్యుల్ (59) సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందారు. విధుల నుండి ఇంటికి వచ్చిన ఆయనకు గుండెపోటు రావడంతో హాస్పిటల్‌కు తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఇమాన్యుల్ మరణించడం బాధాకరమైన విషయం అని యూనియన్‌కు అనేక సంవత్సరాలుగా కమిటీ అధ్యక్షులుగా పనిచేస్తున్నారని ఆయన లేని లోటు ఎన్నటికి తీరనిది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాసు ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్ మున్సిపల్ వెహికల్ డిపో కార్యదర్శి కార్యదర్శి పి.శ్రీను కమిటీ సభ్యులు ముద్రబోయిన నరసింహ, బత్తుల రవి, ధనికొండ వెంకటేశ్వరరావు వెంకటప్పయ్య జె.శ్రీనివాసరావు ఏడుకొండలు ముద్ర పోయిన శ్రీనివాసరావు గండికోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త పుష్పవల్లి తాయారమ్మ

సాంకేతికతపై అవగాహన అవసరం

ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ పుష్పవల్లి తాయారమ్మ

ప్రజాశక్తి, వన్‌టౌన్ : విద్యార్థులు ఉపగ్రహాల సాంకేతికతపై అవగాహన పెంచుకొని ఆ దిశగా తామును తాము తీర్చిదిద్దుకోవాలని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ పుష్పవల్లి తాయారమ్మ జల్లూరి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఉపగ్రహాల సాంకేతికత - అనువర్తనాలు - సమగ్ర పరిశీలన' అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా హాజరైన డాక్టర్ పుష్పవల్లి తాయరమ్మ జల్లూరి మాట్లాడుతూ ఆధునిక సామాజిక వికాసానికి ఉపగ్రహాల అండగా ఉంటున్నాయన్నారు. అంతరిక్ష అన్వేషణకు ఉపగ్రహాల వినియోగం ఇటీవల పెరిగిందన్నారు. అలాగే పలు దేశాలు ఉపగ్రహాల ద్వారా విస్తతమైన ఆదాయ వనరులను పెంచుకుంటున్నాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ పుష్పవల్లితాయరమ్మ ఇస్రో శాస్త్రవేత్తగా పనిచేయటం కళాశాలకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు బీ. శ్రుతి, ఏహెచ్‌డీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

ప్రజాశక్తి - మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రుల్లోని డాక్టర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లయన్స్ సభ్యులు మాట్లాడుతూ కరోనా టైంలో కూడా డాక్టర్లు సేవలందించారని డాక్టర్ల సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు టి.శ్రీధర్, సెక్రటరీ సిహెచ్.నాగభూషణం పాల్గొన్నారు.

జన్యు సవరణతో కొత్త చికిత్సలకు మార్గం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : జన్యు సవరణ రంగంలో చేసిన ఒక ముఖ్యమైన పురోగతి, జన్యు వ్యాధులకు కొత్త చికిత్సలను అందించే మార్గాన్ని సమకూర్చగలదని ఎల్‌విపిఇఐ పరిశోధక బృంద అధిపతి డాక్టర్ ఇందుమతి మారియప్పన్ తెలిపారు. ఈ మేరకు తమ ఆసుపత్రి బృందం సహకారంతో చేసిన పరిశోధన ఫలితాలు నగరంలోని హాస్పిటల్‌లో తెలిపారు. న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ – ఇన్స్టిట్యూట్ ఆఫ్ జినోమిక్స్ అండ్ ఇంటిగ్రేటివ్ బయాలజీ (సిఎస్ఐఆర్–ఐజీఐబి), ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) పరిశోధకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికతలకంటే మరింత ఆధునిక, ఖచ్చితమైన సమర్థవంతమైన జన్యు సవరణ సాధనాన్ని అభివృద్ధి చేసి, పరీక్షించారని చెప్పారు. సిఎస్ఐఆర్–ఐజీఐబిలోని డాక్టర్ దేబోజ్యోతి చక్రవర్తి నేతృత్వంలోని బృందం 'సిఆర్ ఐఎస్ పిఆర్' జన్యు పరిష్కరణ వ్యవస్థలో ఉపయోగించే 'సీఏఎస్9' ప్రోటీన్‌ను మెరుగుపరచడంపై దృష్టి సారించిందన్నారు. 'ఫ్రాన్సిసెల్లా నోవిసిడా' అనే బ్యాక్టీరియా నుండి ఒక సిఎఎస్9 ప్రోటీన్‌ను మెరుగుపరచి, 'ఈఎన్ ఎఫ్‌ఏన్ సీఏఎస్9' అనే మరింత ఖచ్చితమైన సమర్థవంతమైన వేరియంట్‌ను పొందామన్నారు. ఈ కొత్త సాధనాన్ని చిన్న వయసులోనే తీవ్రమైన దష్టిలోపానికి దారితీసే 'లెబెర్స్ కాంజినీటల్ అమౌరోసిస్ టైప్ 2' అనే అరుదైన, జన్యుపర కంటివ్యాధి ఉన్న రోగి నుండి తీసుకున్న కణాలలో పరీక్షించామని, ఎల్‌విపిఐ బృందం రోగి చర్మ కణాలను తీసుకొని, అదే జన్యు పరివర్తనాన్ని కలిగి ఉన్న స్టెమ్ సెల్స్‌గా పునర్వ్యవస్థీకరించామన్నారు. తరువాత వారు ఈ స్టెమ్ సెల్స్‌లో పరివర్తనాన్ని సరిచేసేందుకు ఈఎన్ ఎఫ్‌ఏన్ సీఏఎస్9' సాధనాన్ని ఉపయోగించామన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్



ఆందోళనలో నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి - మైలవరం : గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మైలవరంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు తమకు కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం కాల్వలు తీయటం, వీధులను శుభ్రపరచటం, తదితర పనులను కార్మికులు చేస్తున్నారని అలాంటి పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలివ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. యూనిఫాం, తదితర సామాగ్రిని ఇవ్వాలని, పాత టెండర్లను రద్దు చేయాలని, ప్రత్యేకమైన బడ్జెట్‌ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని లేని పక్షంలో సమయం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐటియు నాయకులు, పంచాయతీ కార్మికులతో మైలవరం గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పంచాయతీ కార్మికుల తరపున పలు డిమాండ్లను తెలిపారు. వారు ఆ డిమాండ్లు పరిష్కరించేలా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిహెచ్.శ్రీనివాస్‌తో పాటు సిఐటియు మైలవరం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శిలు సుధాకర్, మహేష్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వీరమ్మ, శివ, సర్పంచి మంజు భార్గవి, ఉప సర్పంచ్ సీతారామరెడ్డి, కార్యదర్శి రఫీలు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం



డాక్టర్ గాంధీని సన్మానిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ సహజ నర్సింగ్ హోమ్‌లో సోమవారం ఘనంగా డాక్టర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సిహెచ్.గాంధీని హాస్పటల్ యాజమాన్యం, సిబ్బంది ఘనంగా బొకే, శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ గాంధీ కేక్ కట్ చేసి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ యాజమాన్యం డి అనిల్ కుమార్, డి ఉపేంద్ర రావు, ఆర్ఎంపీలు సుమన్, రాజు, ల్యాబ్ సిబ్బంది వాసు, గోపి, అనిల్, ధనుష్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రియమైన మిత్రులారా!



ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు–2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ–మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా

ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ